తెలుగు దిన పత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
ఖమ్మం
ఆదివారం 2-6-2024
పేజీలు :8

# ఘనంగా హనుమాన్ జయంతి

**ప్రజాజ్యోతి, ఏన్కూర్ జూన్ 1:** మండల వ్యాప్తంగా శనివారం హనుమాన్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.హిమాంనగర్,ఏన్కూరు,గార్లఒడ్డు,టి ఎల్ పేట,నాచారం,లచ్చగూడెం, రాజలింగాల,తిమ్మరావుపేట,కేసుపల్లి తదితర గ్రామాల్లోని దేవాలయాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.పంచామృతాలతో అభిషేకం,విశేష అలంకరణ, వెయ్యి తమలపాకులతో సహస్రనామార్చన,వడమాల సేవ, హనుమాన్ చాలీసా పారాయణం,నీరాజనం,మంత్రపుష్పములు తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి.అనంతరం అన్నదాన కార్యక్రమాలు జరిగాయి.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టి యు డబ్ల్యూ జే (ఐజేయు) రాష్ట్ర మహాసభల వెబ్ సైట్ ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం ప్రతినిధి జూన్ 1 ప్రజా జ్యోతి.:** టి యు డబ్ల్యు జె ఐ జేయు రాష్ట్ర మూడవ మహాసభల సందర్భంగా రూపొందించిన వెబ్సైట్ను రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ గృహ నిర్మాణ రెవిన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈనెల 18 , 19.20 వ తేదీల్లో టి యు డబ్ల్యూ జే ఐ జేయు రాష్ట్రము మూడవ మహాసభలు ఖమ్మంలో అట్టహాసంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా ఒక ప్రత్యేక వెబ్ సైట్ ను రూపొందించగా ఆ వెబ్సైట్ను శనివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో ప్రారంభించారు. మహాసభల సందర్భంగా వివిధ మాధ్యమాల్లో సభల విజయవంతానికి సంబంధించి ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జర్నలిస్టు మహాసభల ను పురస్కరించుకొని ఖమ్మం జిల్లాలోని వివిధ నియోజకవర్గస్థాయిలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కొత్తగూడెం లో పెద్ద ఎత్తున ఒక సెమినార్ నిర్వహించడంతోపాటు జిల్లా వ్యాప్తంగా వివిధ అంశాలపై



సెమినార్లు నిర్వహించనున్నారు. ఆయా కార్యక్రమాలన్నింటినీ ఎప్పటికప్పుడు వెబ్సైట్లో అప్డేట్ చేస్తారు. ఈ వెబ్సైట్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్టెకోల రామనారాయణ, టి యు డబ్ల్యు జె ఐజేయు ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకటరావు, ఖదీర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణుగోపాల్, సామినేని మురారి జిల్లా ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు ఆవుల శ్రీనివాసరావు కనకం సైదులు, జిల్లా నాయకులు నల్లజాల వెంకటరావు భూపాల్ యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు మైస పాపారావు , చెరుకుపల్లి శ్రీనివాస్ జిల్లా నాయకులు ఎస్.కె మొహిద్దిన్, నామ పురుషోత్తం , జనార్దన చారి, తాళ్లూరి మురళీకృష్ణ, మేడి రమేష్ ,ఆనంద్, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నామ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

- పార్టీ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- చరిత్ర ఉన్నన్నాళ్ళు ప్రజల గుండెల్లో కెసిఆర్ పదిలం
- తెచ్చుకున్న తెలంగాణాను కాపాడుకోవాలి
- కేసీఆర్ కు అండగా నిలవాలి
- బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పిలుపు



**ఖమ్మం ప్రతినిధి జూన్ 01 ప్రజా జ్యోతి:** తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు బీఆర్ ఎస్ పార్టీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన శనివారం ఇక్కడ పత్రికా ప్రకటన విడుదల చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ఘనంగా జరుగుతున్న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాల్లో అంతా పాల్గొని భాగస్వాములు కావాలన్నారు. కేసీఆర్ నాయకత్వంలో పెద్ద ఎత్తున ఉద్యమించి, సాధించుకున్న తెలంగాణాను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని అన్నారు. కేసీఆర్ ప్రాణాలు ఫణంగా పెట్టి, తెలంగాణాను సాధించుకున్నామని, గత పదేండ్లలో ఎంతో ప్రగతి సాధించుకున్నామని ప్రజల జీవితాల్లో కూడా సమూల మార్పులు తీసుకురావడమే కాకుండా ప్రతి తెలంగాణా బిడ్డ సగర్వ%శీ%గా చెప్పుకునేలా రాష్ట్రాన్ని దేశానికే దిక్సూచిగా చేసుకున్నామని చెప్పారు.దేశం గర్వించేలా కేసీఆర్ తెలంగాణా ను అన్ని విధాలా అభివృద్ధి చేశారని అన్నారు. కష్టపడి సాధించుకుని, అభివృద్ధి చేసుకున్న తెలంగాణాను విచ్ఛిన్న %శీ% కాకుండా జాగ్రత్త పడాలని, కేసీఆర్ కు అండగా నిలవాలని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.తెలంగాణా కల సాకారం చేసుకుని,బంగారు తెలంగాణాగా తీర్చి దిద్దిన కేసీఆర్ చరిత్ర ఉన్నన్ని రోజులు తెలంగాణ ప్రజల గుండెల్లో పదిలంగా ఉంటారని నామ స్పష్టం చేశారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించాలి

**ప్రజాజ్యోతి,ఏన్కూరు జూన్ 1 :** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఏజెన్సీ మండలమైన ఏన్కూర్ మండల సమగ్ర అభివృద్ధికి తగిన స్థాయిలో నిధులు కేటాయించి ప్రజా సమస్యలను పరిష్కరించి అభివృద్ధిలో ముందుకు తీసుకురావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ లు రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సిపిఎం మండల కమిటీ సమావేశం బానోతు బాలాజీ అధ్యక్షతన పార్టీ మండల కార్యాలయంలో జరిగింది. సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలికమైన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. రైతులకు విత్తనాల కొరత లేకుండా ప్రభుత్వమే బాధ్యత వహిస్తూ రైతులకు కావాల్సిన విత్తనాలను అందించి నకిలీ విత్తనాలు సరఫరా కాకుండా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలు తోపాటు ప్రతి ఒక్క ఉపాధి కూలికి కనీసం వందరోజుల పని దినాలు కల్పించాలని లేనిపక్షంలో ఆందోళన చేస్తామని వారు తెలిపారు. విద్యారంగం ప్రారంభం సందర్భంగా పాఠశాల, కళాశాలల్లో మౌలిక సమస్యలు పరిష్కరించి ప్రభుత్వ విద్య అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే భవిష్యత్తులో సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు తప్పవు అని, ప్రజలు తమకు అమలు కావాల్సిన హామీల



అములకై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈనెల 10 ,11న మండల స్థాయి సిపిఎం పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులు జరుగుతాయని వాటిని విజయవంతం చేయడానికి సభ్యులందరూ కృషి చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు ఏర్పుల రాములు ఇటికల లెనిన్, షేక్ జానీ, నందూరి శ్రీనివాసరావు, తమ్మినేని వెంకటయ్య, స్వర్ణ కృష్ణారావు, నరసింహారావు, నామా కృష్ణయ్య, ఇంజం వేణు, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన.

**కారేపల్లి, జూన్ 1 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పరిపాలనపై మండల ప్రజల వైఖరి ఎలా ఉంది అని వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలను అడిగారు. సింగరేణి మండలంలో శనివారం ఆయన సుడిగాలి పర్యటన చేసి, పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. మండల పరిధిలోని సౌమ్య తండాలో బానోత్ రాందాస్ ఇంటి వద్ద తేనీరు సేవించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కావస్తోందని, ఈ కాస్త సమయంలోనే ఎన్నికల హామీలు అమలు చేస్తూ అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేస్తోందని తెలిపారు. రైతులకు రైతుబంధు అందించడం జరిగిందని, ఆగస్టు 15 కానుకగా రైతు రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా తన నియోజకవర్గంలో పోడు భూములలో ఐదు వేల బోర్లు వేయించానని అన్నారు. తాను ఇప్పటివరకు మండల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానని, ఇంకా మిగిలి ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తున్నానన్నారు. కారేపల్లి మండలంలోని ఎర్రబోడు గ్రామపంచాయతీలో పోడు సమస్యలకు, ఎన్నికల కోడ్ అనంతరం శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రయత్నిస్తానన్నారు. ఎలక్షన్ కోడ్ అనంతరం మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలను సందర్శించి, సమస్యలు తెలుసుకుని, వాటిని పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి శ్రీ వెంకటేశ్వర దేవాలయ (సంత) చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు సురేందర్ మనియార్, శ్రీ



ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ధర్మకర్త, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సొసైటీ డైరెక్టర్ హీరాలాల్, బానోత్ దేవుల నాయక్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కడియాల సుధాకర్, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సెల్ అధ్యక్షులు మేదరి వీర ప్రతాప్ (టోనీ), గోపాల్ నాయక్, తాజుద్దీన్, నాయకులు గుగులోత్ భీముడు, గమిడి నరసింహారావు, సట్టు వీరభద్రం, మేదరి రాజా, మహిళా నాయకురాలు గుగులోత్ నాగవేణి , పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే.

**కారేపల్లి, జూన్ 1 ప్రజా జ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని సామ్య తండా లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా జరిగిన వేడుకలలో వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బాణోత్ హీరాలాల్ ఆధ్వర్యంలో జరిగిన హనుమాన్ జయంతి వేడుకలలో ఆలయ పూజారి కోటా చారి ఎమ్మెల్యే చే ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం పూజారి ఎమ్మెల్యేకు శాలువా కప్పి,ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ ఆంజనేయ స్వామి దయవలన మండల ప్రజలందరూ సుఖశాంతులతో, భోగభాగ్యాలతో,అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ ధర్మకర్త ,సొసైటీ డైరెక్టర్ బానోత్ హీరాలాల్,గుగులోత్ భీముడు,బానోత్ రామచందర్ ,గుగులోత్ బాబు, గుగులోత్ రాజేష్ ,వాంకుడోత్ గాంధీ,వాంకుడోత్ రాంబాబు,అజ్మీరా రంజాన్,గుగులోతు బిక్కు, ఆలయ పూజారి భూక్య బాస్యా,కారేపల్లి శ్రీ వెంకటేశ్వర దేవాలయ (సంత) చైర్మన్ అడ్డగోడ ఐలయ్య,జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు సురేందర్



మనియార్,ఆలయ ధర్మకర్త కాంగ్రెస్ సీనియర్ నాయకులు హీరాలాల్,కాంగ్రెస్ నాయకులు దేవ్లా నాయక్,కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కడియాల సుధాకర్,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ సెల్ అధ్యక్షులు మేదరివీర ప్రతాప్ (టోనీ),గోపాల్ నాయక్,తాజుద్దీన్, నాయకులు గమిడి నరసింహారావు,సట్టు వీరభద్రం,మేదరి రాజా,మహిళా నాయకురాలు గుగులోత్ నాగవేణి,పలువురు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపించండి.

**౦ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్.**

**కారేపల్లి,మే16,ప్రజాజ్యోతి:** ఈ నెల 27వ తేదీన జరగబోయే ఖమ్మం, వరంగల్, నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాష్, ఖమ్మం జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు సురేందర్ మనియార్ కోరారు. కారేపల్లి మండల కేంద్రంలో గురువారం వారు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న అంటే ప్రశ్నించే గొంతుక అని ,నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తి అని అన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయాలను అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచి నిజమైన జర్నలిస్టుగా ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీ గెలుపులో భాగమైన వ్యక్తి కాంగ్రెస్ పార్టీ



ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు ఎమ్మెల్సీ ఓటర్లు మద్దతు ఇస్తూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. గత ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో ఓడిపోయిన తీన్మార్ మల్లన్నను ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా తీన్మార్ మల్లన్నకు అవకాశం ఇస్తే ఆ సమస్యలు తీరుతాయని పేర్కొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయండి...

## ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్.

**సత్తుపల్లి జూన్ 1 ప్రజా జ్యోతి.. ఆర్. సి :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది దినోత్సవాలను జయప్రదం చేయాలని శనివారం సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టారాగమయి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం 08:30 గంటలకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం జాతీయ జెండా ఆవిష్కరణ జరుగుతుంది అని, ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రజాదరణ చూసి ఓర్వలేకనే పొంగులేటి పై విషప్రచారం.

**౦ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగండ్ల జగన్.**



**కారేపల్లి,జూన్ 1,ప్రజాజ్యోతి:** మంత్రి పొంగులేటికి నానాటికి పెరుగుతున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు ఆయనపై విషప్రచారాన్ని చేస్తున్నాయని కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగండ్ల జగన్ అన్నారు.సింగరేణి మండల కేంద్రంలో శనివారం ఆయన మాట్లాడుతూ పొంగులేటి ప్రజాదరణను చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు పసలేని ఆరోపణలు చేస్తున్నాయని విమర్శించారు. మంత్రి పొంగులేటి కులాలకు, మతాలకు, అతీతంగా ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేసే ప్రజా సేవకుడని పేర్కొన్నారు. దమ్ము, ధైర్యం ఉంటే ప్రజాక్షేత్రంలోకి వచ్చి మాట్లాడాలన్నారు.

## సైనిక్ స్కూల్లో సీట్లు సాధించిన గాయత్రి కోచింగ్ సెంటర్ విద్యార్థులు

**విద్యార్థులను అభినందించిన గాయత్రీ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు గునుకుల ఈశ్వరరావు**





**కల్లూరు జూన్ 01(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో టిజి టి డబ్ల్యు ఆర్ సైనిక్ స్కూల్ సంస్థ ఈ ఏడాది ఏప్రిల్ ఏడవ తారీఖున నిర్వహించిన సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఫలితాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి 13 మంది విద్యార్థులు సీటు సాధించగా, వారిలో కల్లూరు గాయత్రి కోచింగ్ సెంటర్ కు చెందినఈశ్వ విద్యార్థులు ముగ్గురు సీట్లు సాధించారు.సీట్లు సాధించిన వారిలో కల్లూరు కాకతీయ షుగర్స్ కాలనీకి చెందిన భూక్య విగ్నేష్ కుమార్,మర్లకుంటకు చెందిన కంచర్ల ఫిలిప్ వర్మ తిరుపతిరావు,భూక్య శ్రీ హర్ష శ్రీనివాసరావు లు సీట్లు సాధించారు.విద్యార్థులను కల్లూరు గాయత్రి కోచింగ్ సెంటర్ నిర్వాహకులు గునుకుల ఈశ్వరరావు అభినందించారు.

## శివారెడ్డి ఆరోపణలను వెనక్కు తీసుకోవాలి ..

**గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కంటే కేశవ్..**



**తల్లాడ, జూన్ 1 (ప్రజా జ్యోతి న్యూస్):** తెలంగాణ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం గౌడ్ (ఐఏఎస్) పై ఓ యూట్యూబ్ ఛానెల్ ద్వారా నిరాధార ఆరోపణలు చేసిన అగ్రవర్ణ కుల వ్యక్తి శివారెడ్డిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఏజెన్సీ ప్రాంత గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కంటే కేశవ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శివారెడ్డి చేసిన తప్పుడు ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బడుగు బలహీన వర్గాల బీసీ బిడ్డా చిన్న స్థాయి నుండి పెద్ద ఆఫీసర్ వరకు ఎదుగుతూవుంటే ఓర్వలేని అగ్రవర్ణల వ్యక్తి శివారెడ్డి ఇటువంటి తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని అన్నారు. తప్పుడు వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకోవాలని, లేని పక్షంలో అతనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోసారి ఆయనపై తప్పుడు ప్రకటనలు చేస్తే తమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## శివారెడ్డి ఆరోపణలను వెనక్కు తీసుకోవాలి ..

**గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కంటే కేశవ్..**



**తల్లాడ, జూన్ 1 (ప్రజా జ్యోతి న్యూస్):** తెలంగాణ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం గౌడ్ (ఐఏఎస్) పై ఓ యూట్యూబ్ ఛానెల్ ద్వారా నిరాధార ఆరోపణలు చేసిన అగ్రవర్ణ కుల వ్యక్తి శివారెడ్డిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఏజెన్సీ ప్రాంత గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కంటే కేశవ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శివారెడ్డి చేసిన తప్పుడు ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బడుగు బలహీన వర్గాల బీసీ బిడ్డా చిన్న స్థాయి నుండి పెద్ద ఆఫీసర్ వరకు ఎదుగుతూవుంటే ఓర్వలేని అగ్రవర్ణల వ్యక్తి శివారెడ్డి ఇటువంటి తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని అన్నారు. తప్పుడు వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకోవాలని, లేని పక్షంలో అతనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోసారి ఆయనపై తప్పుడు ప్రకటనలు చేస్తే తమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## మండల వ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు

**బోనకల్,జూన్01, ప్రజా జ్యోతి:** మండల వ్యాప్తంగా హనుమాన్ జయంతి సందర్భంగా పలు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.లక్ష్మీపురం గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకల్లో కులమతాలకు అతీతంగా పాల్గొన్నారు. గ్రామంలో కోదండ రామస్వామి దేవాలయం ఆవరణలో హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో భక్తులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు, ప్రార్థనలు నిర్వహించారు. అలాగే లక్ష్మీపురం గోవిందాపురం రెండు గ్రామాల మధ్య అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఎన్నికల కౌంటింగ్ దృష్ట్యా ఈనెల 3,4 తేదీలలో జరగాల్సిన జేఎన్టీయూ పరీక్ష కేంద్రంలో మార్పు జిల్లా కలెక్టర్ వి పి గౌతం




**ఖమ్మం ప్రతినిధి జూన్ 1 ప్రజా జ్యోతి.:** స్థానిక పొన్నేకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఖమ్మం పార్లమెంటరీ ఎన్నికల కౌంటింగ్ ఈ నెల 4న జరుగుతున్న దృష్ట్యా ఈ నెల 3, 4వ తేదీలో జరగాల్సిన జేఎన్టీయూ చివరి సంవత్సరం సెమిస్టర్ పరీక్షా కేంద్రాన్ని ఖమ్మం రూరల్ మండల పరిధిలో గల దరిపెల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కి మార్చినట్లు ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గం రిటర్నింగ్ ఆఫీసర్, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్ష రాసే స్వర్ణ భారతి ఇంజనీరింగ్ కాలేజ్, ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజ్ ఫర్ ఉమెన్, బొమ్మ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాల యజమాన్యాలు, విద్యార్థులు ఇట్టి విషయాన్ని గమనించాలని ఆయన తెలిపారు. మిగతా పరీక్షలు యధావిధిగా శ్రీ చైతన్య కాలేజీలోనే జరుగుతాయని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సహకార సంఘాల ఎన్నికలకు రంగం సిద్ధం

**-జిల్లా సహకార సంఘం అధికారి**




**ఖమ్మం ప్రతినిధి జూన్ 1 ప్రజా జ్యోతి:** రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ ఉత్తర్వుల ప్రకారం ఖమ్మం జిల్లా లోని వివిధ సహకార సంఘాలకు ఈ నెల 6 నుండి 19 వరకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు జిల్లా సహకార అధికారి సయ్యద్ ఖుర్షీద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 3 మత్స్య, 1లేబర్ కాంట్రాక్టు, 3 కల్లు గీత సహకార, 1 గొర్రెల సంఘాలకు ఎన్నికలు నిర్వహించనున్నామని ఆయన తెలిపారు. మిగిలిన సంఘాల ఎన్నికలను దశలవారీగా నిర్ణీత గడువు లోపల నిర్వహించనున్నట్లు. ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నకల కోసం తెలంగాణ రాష్ట్ర సహకార సంఘాల చట్టం 1964 ప్రకారం కమిటీ గడువు పూర్తి అవుతున్న సంఘాల వారు 60 రోజుల ముందు ఎన్నికల ప్రతిపాదనలు రాష్ట్ర సహకార ఎన్నికల అథార్టికి గాని, జిల్లా సహకారఅధికారికి గాని సమర్పించాలని ఆయన వెల్లడించారు.

# నాగులవంచ డీసీసీబీ బ్యాంక్ అధికారులకు సన్మానం



**చింతకాని జూన్ 1 ప్రజా జ్యోతి :** బదిలీ పై వెళుతున్న నాగులవంచ డీసీసీబీ బ్యాంక్ అధికారులు కొండా మహేష్ కుమార్ (ఖమ్మం హెడ్ ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ గా), అప్పిరెడ్డి త్రివేణి (బోనకల్) లను నాగులవంచ గ్రామ పెద్దలు, బ్యాంక్ సిబ్బంది శనివారం శాలువలతో ఘనంగా సన్మానించారు. బదిలీ పై వెళుతున్న బ్యాంక్ అధికారులు తమకు ఇబ్బంది కల్గకుండా సేవలు అందించినట్లు కాతాధారులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ %=%. చైతన్య, స్టాప్ అసిస్టెంట్ %+%. లావణ్య, సూపర్ వైజర్ %ఖ%. నాగేశ్వరావు, చింతకాని, నాగులవంచ సీఈఓ లు శ్రీనివారావు, సొసైటీ చైర్మన్ నల్లమోతు శేషగిరి, సిబ్బంది %ూ% పర్వతాలు, భార్గవ్, పడిశాల కెనడి, నాగులవంచ గ్రామ పెద్దలు సామినేని అప్పారావు, అంబటి పిచ్చారావు, శరత్, అలిశ్యం రవి, తోటకూరి చిన్నా, కొత్తమాసు నరేష్ తదితరులు పాలోగొన్నారు.

# పొంగులేటి పై చేస్తున్న విషప్రచారాన్ని ఖండిస్తున్నాం

**-ప్రజాదరణను ఓర్వలేకనే ఈ పసలేని ఆరోపణలు**

**-ప్రజాక్షేత్రంలో వచ్చి మాట్లాడాలని సూచన**


**-సీనియర్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా.పిడమర్తి రవి, వక్కలగడ్డ.చంద్రశేఖర్**



**ఖమ్మం ప్రతినిధి జూన్ 1 ప్రజా జ్యోతి:** తెలంగాణ ప్రజాబంధువు, అందరివాడు పొంగులేటి శ్రీనాన్న పై ఇటీవల కొందరు కావాలని అసత్య ప్రచారం చేస్తున్నారు. శ్రీనన్న అంటేనే కుల,మతాల రహితంగా అందరినీ ఆదరించి,కుటుంబంలో ఒక సభ్యునిగా గౌరవించే వ్యక్తి అని అన్నారు.ఆయనకు వస్తున్న ప్రజాదరణను ఓర్వలేని కొందరు కోవర్టులు,తల్లిపాలు తాగి, రొమ్ముగుద్దె చిల్లర నాయకులు, ఫేక్ పేర్లతో, కొన్ని కులాలపేర్లు పెట్టి, శ్రీనన్నను అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారు.ఆయన ఎటువంటివారు,ఆయన వ్యక్తిత్వం తెలిసినవారందరికీ తెలుసునని అన్నారు.అన్నా అంటే నేను ఉన్నాను అని పలికే మహోన్నత వ్యైన,ఆవదలో ఆపద్భాందవుడుగా ఉన్న వ్యక్తిపై నీచపు ఆరోపణలు మానుకోవాలని తెలిపినారు. శ్రీనన్న పై జరుగుతున్న విషప్రచారాన్ని ఖండిస్తూ, దమ్ము, ధైర్యం ఉంటే, పబ్లిక్ గా వచ్చి వారు చేస్తున్న ఆరోపణలను నిరూపించాలని లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని,నోరును అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు.వారిపై లీగల్ గా చర్యలు తీసుకొనే విధంగా వచ్చే వరకు తెచ్చుకోవద్దని,ఇటువంటి ఆరోపణలు పుణారావృతం కాకుండా సూచుకోవాలని వారిని కోరారు.

# మండలంలో శోభాయమానంగా హనుమాన్ జయంతి వేడుకలు

**ఎర్రుపాలెం, జూన్ 1, ప్రజాజ్యోతి:** మండలంలో అన్ని గ్రామాలలో హనుమాన్ మందిరాలలో, రామాలయాలలో శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ దాస ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆంజనేయ స్వామి వారికి అభిషేకాలు నిర్వహించి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించి, అన్న ప్రసాద్ వెతుకరణ చేశారు. సాయంత్రం ఐదు గంటలకు స్వామివారిని ఊరేగింపు గ్రామపురి వీధుల్లో దర్శనమిచ్చారు. తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన





జమలాపురం స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం హనుమాన్ జయంతి రావటంతో భక్తులతో రద్దీగా మారింది. మీనవోలు గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారికి అభిషేకాలు నిర్వహించి వచ్చిన భక్తులకు ప్రసాదాలు అందించారు. మండలంలోని ఆంజనేయ స్వామి దేవాలయాల్లో భక్తులతో హనుమాన్ జయంతి సందర్భంగా శోభాయమానంగా ఉన్నాయి.

# పదవీ విరమణ కార్యక్రమంలో రఘోత్తమ రెడ్డికి ఘన సన్మానం-ఎన్పి డిసీఎల్ లో రఘోత్తమ రెడ్డి సేవలు మరువలేనివి- ఎస్ ఈ సురేందర్





**ఖమం టౌన్ జూన్ 1 ప్రజాజ్యోతి:** ఎన్పీడీసీఎల్ శాఖలో రఘోత్తమ రెడ్డి సేవలు మరువలేనివి అని ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సురేందర్ అన్నారు. కన్స్ట్రక్షన్ విభాగంలో సత్తుపల్లి ఏఈ గా పదవీ విరమణ పొందిన రఘోత్తమ రెడ్డి పదవీ విరమణ సన్మాన కార్యక్రమం ఖమ్మం నగరంలోని ఇల్లందు క్రాస్ రోడ్లోని గెస్ట్ హౌస్ లో జరిగింది. రఘోత్తమ రెడ్డి వినియోగదారులతో మమేకమై ఎన్పీడీసీఎల్ సంస్థ అభివృద్ధికి కృషి చేశారని గుర్తు చేశారు. 2006 సంవత్సరాల్లో కూసుమంచి ఏఈగా పనిచేసే సమయంలో ఉత్తమ ఏఈ గా అప్పటి విద్యుత్ శాఖ మంత్రి షబ్బీర్ అలీ చేతులు మీదుగా అవార్డు పొందారు అన్నారు. పాలేరులో ప్రతి ఇంటి ముందు సీసీ రోడ్డు వేస్తాం కొణిజర్ల ఏఈ గా ఉన్నప్పుడు రైతుల సమస్యలు పరిష్కరించారన్నారు. 32 సంవత్సరాలు రఘోత్తమ రెడ్డి ఎన్పీడీసీఎల్ లో అందించిన సేవల పై కొనియాడారు. పదవీ విరమణ పొందిన తర్వాత కుటుంబ సభ్యులతో సంతోషమైన జీవితం గడపాలని కోరారు. అనంతరం ఏఈ కుటుంబ సభ్యులను ఎస్ఈ ఘనంగా సత్కరించారు. తెలంగాణ ఇంజనీర్ డిప్లొమా అసోసియేషన్ నుంచి ఇంజనీర్లు రఘోత్తమ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఈ టెక్నికల్ బాబు రావు, కన్స్ట్రక్షన్ డీఈ హీరాలాల్, ఏడీఈ కిరణ్ చక్రవర్తి, ఏఈ ప్రసాద్, మాధవి లత తదితరులు పాల్గొన్నారు."

# 44 కార్మిక సంక్షేమ చట్టాలను యధా విధంగా పొందుపరిచి కార్మికులకు రక్షణ కల్పించాలి .

**ఖమ్మం జూన్ 1 ప్రజా జ్యోతి.:** ఖమ్మం టౌన్ రాడ్ బైండింగ్ మేస్త్రీల సమావేశం స్థానిక బల్లేపల్లి ఇఫ్టూ జిల్లా ఆఫీసులో కోట.రాజు అధ్యక్షతన జరిగింది . ఈ సమావేశం లో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు పటేల్ పాల్గొని మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్నా 44 కార్మిక సంక్షేమ చట్టాలలో 29 చట్టాలను 4 లేబర్ కొడ్స్ గా మార్చివేసి మిగతా 15 చట్టాలను అడ్రస్ లేకుండా చేశారని ఆరోపించారు . ఈ 4 లేబర్ కోడ్ లను కార్మిక సమ్మె పై అనేక ఆంక్షలు మరియు 08 గంటల కన్నా అధిక గంటలు పని చేయొచ్చుకొవచ్చనే నిబంధన ఫిక్షెడ్ టర్మ్ ఎంప్లాయీమెంట్ వంటి కార్మిక వ్యతిరేక విధానాలను ఈ 04 లేబర్ కోడ్ లను పొందుపరిచారు . 08 గంటల పని స్థానంలో 12 గంటల పని చేయొచ్చని నిబంధన తీసుకొచ్చిన తర్వాత అడ్డు అదుపు లేకుండా కార్మిక వర్గాన్ని ధొచుకొవటానికి అవకాశం కల్పించింది . 08 గంటల పని ధినము నిబంధన ఉన్నవాడు కూడ యాజమన్యం అధిక గంటల పని చేయించిన చరిత్ర ఉంది . సెలవలకు కూడ నోచుకోని దయనీయ స్థితి కార్మిక వర్గానికి ఏర్పడబోతుందనీ అన్నారు . ఈ సమావేశంలో నాయకులు గాజుల మొహాన్ రావ్ , గొసుల అశోక్ , మాలొత్ రూపుల , కుంట్ల సతీశ్ , బి.హనుమంతరావు , ఎన్.అవినాష్ , గూడ వెంకటేశ్వర్లు , శ్రీను , నవీన్ తదితరులు పాల్గొన్నారు .

# హనుమత్ జయంతిని పురస్కరించుకొని శ్రీ భక్తాంజనేయ స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**ఖమ్మం జూన్ 1 ప్రజా జ్యోతి.:** ఖమ్మం ప్రభాత్ టాకీస్ రోడ్డు శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో హనుమజ్జయంతి సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకములు మరియు విఘ్నేశ్వర పూజ , కలశాలతో



విశేష పంచామృత రసాభిషేకం , విశేషాలంకరణ , సిందూరపూజ , నాగవల్లిదళర్చన , మంగళ నీరాజనం మంత్రపుష్పము , హనుమాన్ చాలీసా పారాయణం అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది . అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులయ్యారు . అనంతరం మహా అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో శ్రీ భక్తాంజనేయ స్వామి వారి దేవాలయంలో ప్రధాన అర్చకుడు బ్రహ్మశ్రీ గట్టు హరీష్ శర్మ మరియు విష్ణుశర్మ , వంశీకృష్ణ , శ్రీనివాస్ , అనిల్ కుమార్ , శ్రీకాంత్ దత్తు , నరేష్ , సుధాకర్ , అశోక్ తదితరులు పాల్గొన్నారు .

# భుఖ్య విజయకు ఘన నివాళులు



**ఖమ్మం జూన్ 1 ప్రజా జ్యోతి** జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సమన్వయ ( డి సి హెచ్ ఎస్ ) అధికారి డాక్టర్ బి.వెంకటేశ్వర్లు సతి మణీ భుఖ్య విజయ పెద్ద కర్మ శనివారం ఖమ్మం నగరం లోని వీడియోస్ కాలనిలో గల ప్రసాద్ హైట్స్ అపార్టుమెంటులో నిర్వహించగా పలువురు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు . అమే చిత్ర పటానికి పూల మాలలు వేసి , నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో వైరా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చంద్రావతి , లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు బద్రు నాయక్ , వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా గౌరవ అధ్యక్షురాలు షేక్ నజీమా , జిల్లా అధ్యక్షురాలు భుఖ్య ఉపేంద్ర బాయి , ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు రాజేష్ నాయక్ నాయకులు కృష్ణ నాయక్, నందు నాయక్ , రవీందర్ నాయక్ , వీరన్న నాయక్ , శ్రీనివాస్ నాయక్ , రాంబాయి , రమేష్ , సురభి నాయక్ , వీరనారి మణుల ఆశయ సాధన సమితి నాయకులు లలితా బాయి , జయా, జ్యోతి , మైనార్టీ నాయకుడు అబ్దుల్ రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు

# అర్చక స్వామి కొత్తలంక వెంకటపతికి ఘన సన్మానం

**ఖమ్మం జూన్ 1 ప్రజా జ్యోతి:** ఖమ్మం పట్టణం కమాన్ బజార్ మధ్య గేటు ఆంజనేయస్వామి గుడిలో ప్రధాన అర్చక స్వాములగా స్వామి సేవలో తరించి 40 సంవత్సరాలు ఆంజనేయ స్వామి వారికి నిత్య కైంకర్యాలు పండుగలు విశేష అలంకరణలు భక్తుల విశేష ఆదరణతో శ్రీ కొత్తలంక వెంకటపతి పదవీ విరమణ చేయు సందర్భంగా వారి భావి జీవితం మంచి ఆరోగ్యంతో సుఖశాంతులతో ఉండాలని పలువురు అధికారులు బంధుమిత్రులు భక్తజనులు కోరుకున్నారు . ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీకాంత్ , జగన్ మోహన్ రావు , ఆంజనేయులు , ఇన్స్ట్రక్టర్ సమత , కమాన్ బజార్ గాంధీ చౌక్ వ్యాపారస్తులు మరియు భక్తులు పాల్గొన్నారు . దేవాలయ భక్త బృందం మాజీ కమిటీ చైర్మన్ లు పుల్లకండం రమేష్ , పుల్లకండం సురేష్ , మద్ది బాబు , కటకం ఉమా , చిన్ని , కటకం గిరి , ప్రముఖ సామాజికవేత్త కడవెండి వేణుగోపాల్ కార్యక్రమంలో పాల్గొని అర్చక స్వామిని ఘనంగా సత్కరించి వారి సేవలను కొనియాడినారు . వారు గత 25 సంవత్సరములుగా అన్నదాన కార్యక్రమం దేవాలయ ప్రాంగణంలో అద్భుతంగా విశేషంగా భక్తుల సహకారంతో నిర్వహించినారు ప్రతి మంగళవారం హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించినారు వారికి ఇంకా కొన్ని సంవత్సరములు దేవాలయంలో పూజలు నిర్వహించుకొనుటకు అనుమతి ఇవ్వవలసిందిగా ఎండోమెంట్ డిపార్ట్మెంట్ వారిని భక్తులు కోరడం జరిగినది . తదుపరి అర్చకులుగా బంధకవి శ్రీ సత్య వెంకట రాజారావును నియమించడం జరిగింది .

